# TRR GOVERNMENT DEGREE COLLEGE :: KANDUKUR

# JKC BATCH DETAILS 2019 - 2020

| S No | Academic Year | Batch | Batch Strength | TOTAL | Placements | TOTAL |
|---|---|---|---|---|---|---|
| 1 | 2019-2020 | I | 34 | 128 | 20 | 77 |
| 2 | | II | 52 | | 30 | |
| 3 | | III | 42 | | 27 | |

# JOB MELA-1

# 14-02-2020

## Andhra Pradesh State Skill Development Corporation

**Prakasam Dt.**

# JOB MELA

## ON

## 14-02-2020

HETERO AMARA RAJA FOXCONN HDFC BANK Teleperformance

## JAWAHAR KNOWLEDGE CENTRE

**TRR Govt. Degree College - Kandukur**

## 14న టీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

కందుకూరు, ఫిబ్రవరి 11 : పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ) సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్, ఏపీఎస్‌డీసీ జిల్లా మేనేజరు లోకనాథంలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్, అమర్‌రాజా బ్యాటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి సంస్థలు పాల్గొంటాయన్నారు. నిరుద్యోగులంతా ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 14న టీఆర్ఆర్‌లో జాబ్‌మేళా

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ శుక్రవారం జవహర్ నాలెడ్జ్ కేంద్రం సహకారంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవి కుమార్ తెలిపారు. జాబ్‌మేళాకు హెటిరోడ్రగ్స్, అమర్‌రాజా బ్యాటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వంటి ప్రఖ్యాతి గాంచిన సంస్థలు పాల్గొంటాయన్నారు. కందుకూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్ ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ లోకనాథం తెలిపారు.


ANDHRA PRADESH STATE
SKILL DEVELOPMENT CORPORATION
HETERO
Teleperformance
HDFC BANK
KANDUKUR
Andhra Pradesh State Skill Development Corporation
Prakasam Dt.
JOB MELA
ON
14-02-2020
FOXCONN
HDFC BANK
Teleperformance
REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA


ANDHRA PRADESH STATE
SKILL DEVELOPMENT CORPORATION
HETERO
FOXCONN
Teleperformance
HDFC BANK
REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA


ANDHRA PRADESH STATE
SKILL DEVELOPMENT CORPORATION
HETERO
FOXCONN
Teleperformance
REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA


REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA


REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA


REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA




# ఉద్యోగాలకు 71 మంది ఎంపిక

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలలో మొత్తం 71 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డి. విజయశ్రీ తెలిపారు. ఆమె మాట్లాడుతూ శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో హెటిరో డ్రగ్స్, అమర్‌రాజా బ్యాటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సంస్థల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించారని తెలిపారు. అందులో ఎంపికైన 71 మందికి వారి సంస్థల విధివిధానాలను తెలియజేశారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ లోకనాథం, కళాశాల అధ్యాపకులు రాజగోపాల్, సి. రాము, డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కంపెనీల ప్రతినిధులు

# JOB MELA-2

# 08-08-2019



ఈనాడు
epaper.eenadu.net

# నేడు టీఆర్ఆర్ కళాశాలలో జాబ్‌మేళా

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.విజయశ్రీ, జేకేసీ కోఆర్డినేటర్ పి.రాజగోపాల్ తెలిపారు. వారు మాట్లాడుతూ జేకేసీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ జాబ్‌మేళాలో పదో తరగతి, ఇంటర్, ఐటీఐ పూర్తి చేసిన వారు పాల్గొనవచ్చన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరవ్వాలని తెలిపారు.

# ఇసుక ట్రాకర్ స్వాధీనం

Date : 08/08/2019 EditionName : ANDHRA PRADESH ( PRAKASAM, KANDUKURU ) PageNo : 02

# నేడు జాబ్‌మేళా

**కందుకూరు రూరల్:** స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహార్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ) ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.విజయశ్రీ , జేకేసీ కో ఆర్డినేటర్ పి.రాజ గోపాల్‌బాబు తెలిపారు. జాబ్‌మేళాలో కళ్లం టెక్స్‌టైల్, హెటెరో డ్రగ్స్ కంపెనీలు పాల్గొంటున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన వారు ఈ ఉద్యో గాలకు అర్హులని స్పష్టం చేశారు. విద్యార్హత సర్టిఫికెట్లతోపాటు ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ తో హాజరు కావాలని అభ్యర్థులకు సూచించారు. కందుకూరు పరిసర ప్రాంత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాక్షి Thu, 08 August 2019
https://epaper.sakshi.com/c/42262

# టీఆర్‌ఆర్‌లో జేకేసీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నేడు

**కందుకూరు, ఆగస్టు 7:** స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జెకెసి) ఆధ్వర్యంలో ఈ నెల 8న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయశ్రీ, జెకెసి కో ఆర్డినేటర్ పి.రాజగోపాలబాబు ఒక సం యుక్త ప్రకటనలో తెలిపారు. కళ్లం టెక్స్‌టైల్స్, హెటిరో డ్రగ్స్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటాయని తెలిపారు. ఇంటర్, టెన్త్, ఐటిఐ, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థులంతా ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. విద్యార్హత సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు జెరాక్స్ తీసుకుని అభ్యర్థులు గురువారం ఉదయం 10 గంటలకు నేరుగా ఇంటర్వ్యూకి హాజరు కావచ్చని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆంధ్రజ్యోతి Thu, 08 August 2019
https://epaper.andhrajyothy.com/c/42263247

ఈనాడు
epaper.eenadu.net

# 35 మందికి ఉద్యోగాలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన జాబ్‌మేళాలో 35 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డి. విజయశ్రీ తెలిపారు. కళాశాలలోని జేకేసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు కళ్లం టెక్స్‌టైల్స్, హెటిరో డ్రగ్స్ కంపెనీలు హాజరై ముఖాముఖిలు నిర్వహించాయి. టెక్స్‌టైల్స్ కంపెనీకి 27 మంది, హెటిరోడ్రగ్స్‌కు 8 మంది ఎంపికయ్యారన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఉద్యోగావకాశాలు అధికంగా ఉంటాయని ప్రిన్సిపల్ సూచించారు. వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంస్థల డైరెక్టర్లు శివారెడ్డి, నగేష్ కుమార్, విజయ్, జేకేసీ కన్వీనర్ పి.రాజగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.




నియామక పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపల్ విజయశ్రీ

Date : 09/08/2019 EditionName : ANDHRA PRADESH PageNo : 02




ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలు అందజేస్తున టీఆర్‌ఆర్ ప్రిన్సిపాల్ విజయశ్రీ

### టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

# 35 మంది ఉద్యోగాలకు ఎంపిక

**కందుకూరు, ఆగస్టు 8:** స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. కళ్లం టెక్స్‌టైల్స్, హెటిరో డ్రగ్స్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరై 35 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకుని ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాయి. కళ్లం టెక్స్‌టైల్స్ కంపెనీలో ఉద్యోగాల కోసం 50 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 27 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 20 మంది హాజరు కాగా వారిలో 8 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. జాబ్ మేళాలో భాగంగా ఇంటర్వ్యూలు ప్రారంభించేముందు నిర్వహించిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయశ్రీ మాట్లాడుతూ నైపుణ్యాలను పెంపొందించుకుంటే డిగ్రీ విద్యార్థుల కోసం ఉన్నత కొలువులు ఎదురు చూస్తున్నాయని అన్నారు. విద్యార్థులు నైపుణ్యాల పెంపు, ఆంగ్ల పరిజ్ఞానం పెంచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసీ ల్యాబ్ ద్వారా నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక కృషి జరుగుతోందని, కళాశాలలో సకల సదుపాయాలు ఉన్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జేకేసీ కన్వీనర్ పి. రాజగోపాల్ బాబు, కంపెనీల ప్రతినిధులు శివారెడ్డి, నగేష్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 09 August 2019
https://epaper.andhrajyothy.c

# నైపుణ్యంతోనే మంచి ఉద్యోగాలు

**ప్రజాశక్తి-కందుకూరు**

విద్యార్థులు వారి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలను పొందవచ్చని కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.విజయశ్రీ అన్నారు. స్థానిక టిఆర్ఆర్ కళాశాలలో మెగా జాబ్‌మేళాలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో విజయ శ్రీ మాట్లాడారు. జెకెసి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో కళ్లం టెక్స్‌టైల్స్, హెటిరో డ్రగ్స్ కంపెనీలల ఇంటర్వ్యూలకు 70 మంది హాజరు కాగా 35 మంది ఎంపికయ్యారు. నియామక



**నియామక పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపల్ విజయశ్రీ**

పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళ్లం టెక్స్‌టైల్స్ డైరెక్టర్ శివరెడ్డి, నగేష్‌కుమార్, హెటిరో డ్రగ్స్ ప్రతినిధి విజయ్ పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన వారిని జెకెసి కోఆర్డినేటర్ పి.రాజగోపాల్‌బాబు అభినందించారు.

ప్రకాశం
Fri, 09 August 2019
epaper.prajasakti.com/c/42295882

# కళ్ళం టెక్స్‌టైల్స్

## వీవింగ్ & డైయింగ్ డివిజన్

కుంకుపాడు, అద్దంకి మం., ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్

## మెగా జాబ్ మేళా

తేది : 08-08-2019 గురువారం,

సమయం : ఉదయం గం. 10-00 ల నుండి సాయంత్రం గం. 4-00 ల వరకు

స్థలము : టి.ఆర్.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కందుకూరు.

### మిషన్ ఆపరేటర్స్ - 50

అర్హత : ఆడ / మగ - పదవతరగతి పాస్ / ఫెయిల్. వయస్సు : 18 సం॥ నుండి 35 సం॥ లోపు, సెలెక్ట్ అయిన వారికి మొదట 3 నెలలు ఉచిత భోజన వసతి కల్పించి నెలకు రూ.7,000/-లు జీతం ఇవ్వబడును. తదుపరి అనగా 3 నెలల పిదప రూ.10,000/-లు జీతం ఇవ్వబడును.

### మిషన్ ఆపరేటర్స్/క్వాలిటీ ఇన్వెస్టిగేటర్స్ - 50

అర్హత : ఆడ / మగ - డిగ్రీ పాస్ / ఫెయిల్, వయస్సు : 18 సం॥ నుండి 35 సం॥ లోపు, సెలెక్ట్ అయిన వారికి మొదట 6 నెలలు ఉచిత వసతి కల్పించి నెలకు రూ.10,000/-లు జీతం ఇవ్వబడును.

తదుపరి అనగా 6 నెలల పిదప రూ.12,000/-లు జీతం ఇవ్వబడును.

### మిషన్ ఆపరేటర్స్/క్వాలిటీ ఇన్వెస్టిగేటర్స్/రోల్‌డాఫర్స్/బాయిలర్ ఆపరేటర్స్/డయ్యింగ్ డిపార్టుమెంట్ - 20 ఫ్యామిలీస్

అర్హత : తెలుగు, ఇంగ్లీషు చదవడం, వ్రాయడం తెలిసివుండాలి.

భార్య, భర్తలకు ఉద్యోగ అవకాశం కల్పించబడును. ఉచిత క్వార్టర్స్ (అపార్ట్‌మెంట్) కల్పించబడును. మరియు కిరాణా షాపు (ప్రొవిజన్స్) నందు రాయితీ కల్పించబడును. మరియు గ్యాస్ కనెక్షన్ వాయిదా పద్ధతిలో ఇప్పించబడును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

ఎ. శివారెడ్డి, 9100040845,

యం. నగేష్‌కుమార్, 8555979769

పూర్ణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, అద్దంకి - 9989157457


TRR Govt. Degree College
JOB MELA



# JOB MELA-3

# 06-07-2019




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు
Skill


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు
కందుకూరు పురపాలక సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న
మెగా జాబ్ మేళా
06-07-2019 ,సమయం : ఉ॥10గం॥ల నుండి సా॥5గం॥ వరకు
Skill


REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA


REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA

### ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు

# ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- వారి నైపుణ్యాలను కంపెనీలు గుర్తించాలి
- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి



ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులు

**కందుకూరు అర్బన్:** ప్రభుత్వ కళాశాలల్లో జాబ్ మేళా నిర్వహించడం ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న బాలికల వసతి గృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కందుకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలుగానీ, కళాశాలలుగానీ కార్పొరేట్ సంస్థలకు దీటుగా విద్యా విధానాలను సంపూర్ణంగా అందించాలని కోరారు. కేవలం మౌలిక వసతులే కాకుండా చదువు పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలన్నారు. మరిన్ని కంపెనీలు ముందుకొచ్చి యువతలోని నైపుణ్యాలను బయటకు తీసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. జాబ్‌మేళాకు హాజరైన యువతకు కూడా తమ చదువుకు తగిన ఉద్యోగం కావాలనే ఆలోచన, ఆశ ఉంటుందని, ఉద్యోగాలు కొంత ఆలస్యమైనప్పటికీ నిరుత్సాహపడకుండా ఉత్సాహంతో శక్తి కూడగట్టుకుని ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జాబ్‌మేళా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కంపెనీలన్నీ ప్రభుత్వ భూములు తీసుకుంటూ, ప్రభుత్వ పరంగా రాయితీలు పొందుతూ, ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముందుకు ఎందుకు రావడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పెద్ద కంపెనీలు కూడా ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులలో నైపుణ్యం ఉన్న వారిని గుర్తించాలన్నారు. విద్యార్థులు కూడా కంపెనీలకు బేస్ ఉందా.. లేదా అని ఆలోచించకుండా మనకు బేస్ ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు సంతోషించి ఆ కంపెనీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దీర్ఘకాలం ఆ కంపెనీలలో పనిచేసే అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఇంకా రానున్న రోజుల్లో ప్రభుత్వంతో కలిసి మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించి యువతకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇంటర్వ్యూ నిర్వహణకు హాజరైన కంపెనీల ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామారావు, కమిషనర్ వి.శ్రీనివాసరావు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 07 July 2019
https://epaper.sakshi.com/c/41126861

# యువతకు మార్కుల కంటే నైపుణ్యం ముఖ్యం

- కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి
- జాబ్‌మేళాలో బడా కంపెనీలు పాల్గొనకపోవడం పట్ల అసహనం

**ప్రజాశక్తి-కందుకూరు**

యువతకు మార్కుల కంటే నైపుణ్యం ముఖ్యమని, ప్రభుత్వ కళాశాలలో జరిగే జాబ్‌మేళాలో పెద్దపెద్ద కార్పొరేటు కంపెనీలు పాల్గొనకపోవడం కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కందుకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహీధరరెడ్డి మాట్లాడుతూ ప్రవేటు సంస్థలు నిర్వహించే జాబ్‌మేళాలకు మాత్రమే బడా కంపెనీలు వస్తున్నాయని, ప్రభుత్వ సంస్థలు నిర్వహించే జాబ్‌మేళాలకు రాకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. కంపెనీలు ఎందుకు రావడం లేదో రాతపూర్వకంగా వారిని కోరాలని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులను కోరారు. భూములు, విద్యుత్ ఇతర రాయితీలను ప్రభుత్వం నుండి పొందేందుకు బడా కంపెనీలు పరిమితం అవ్వడమేమిటని ప్రశ్నించారు. కందుకూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువత లేకుండా చూడాలని కోరారు. చదువు దశలోనే ఒక చేతితో పట్టా మరో చేతితో నియామక పత్రంతో కళాశాల నుండి బయటకి రావాలని చెప్పారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కల్పించి ఎంఎన్‌సి కంపెనీలకు అనుగుణంగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలిపారు. కార్పొరేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలను ఉండేలా దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

జాబ్ మేళాలలో ఉద్యోగాలకు ఎంపికైన వారు చివరి వరకు నిలుపుకోలేకపోవడానికి గల కారణాలను అన్వేషిస్తే దానికి తగిన విధంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఆర్‌డిఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఉద్యోగం కంటే కొన్ని మూల విషయాలు తెలుసుకోవాలని చెప్పారు. జీవితం అభివృద్ధికి దోహదపడుతుందని జ్ఞానం, నైపుణ్యం తప్పనిసరిగా ఉండాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత నైపుణ్యంతోపాటు ఇలాంటి జాబ్‌మేళాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్‌మేళాకు 13 కంపెనీలు హాజరు కాగా మొత్తం 397 మంది ఉద్యోగాల కోసం హాజరయ్యారు. వారిలో 208 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి కంపెనీలు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా అధికారి షేక్ మీరావలి, టిఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.విజయశ్రీ, ఎపిఎస్ఎస్‌డిసి ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు బాషా, ఫిరోజ్ గాంధీ, టిటిటిఒ శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రకాశం Sun, 07 July 2019
epaper.prajasakti.com/c/41127547

ఈనాడు
epaper.eenadu.net
ఆదివారం 7 జూలై 2019

# కందుకూరు

## గ్యాస్ సమాచారం

కందుకూరు: స్థానిక శ్రీలక్ష్మీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ ద్వారా జులై అయిదో తేదీ వరకు నమోదు చేసుకున్న పట్టణంలోని వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలు పొందుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహించే జాబ్‌మేళాలకు పెద్ద పెద్ద సంస్థలు రాకపోవడం అన్యాయమన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ తరపున పెద్ద సంస్థలకు లేఖలు రాయాలని, జాబ్‌మేళాలకు రాకపోడానికి కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇక నుంచి జాబ్

## ❑ 210 మందికి ఉద్యోగాలు

మేళాలు తరచూ నిర్వహించి నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తానని తెలిపారు. ఆర్డీవో కె.ఎస్.రామారావు మాట్లాడుతూ యువతకు నైపుణ్యం ముఖ్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలో అయిదు వేల మందికి నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి సంస్థకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ మీరావళి మాట్లాడుతూ జాబ్‌మేళాలో 13 కంపెనీలు పాల్గొని 210 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డి.విజయశ్రీ, ప్లేస్‌మెంట్ అధికారులు బాషా, ఫిరోజ్‌గాంధీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

Date : 07/07/2019 EditionName : ANDHRA PRADESH PageNo : 02




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు
కందుకూరు పురపాలక సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న
మెగా
మేళా
తేది : 06-07-2019 ,సమయం :
నుండి సా॥5గం॥ వరకు
స్థలం : టి.ఆర్.ఆర్.గవర్నమెంట్ డిగ్రీ
కందుకూరు,ప్రకాశం జిల్లా
కమీషనర్ కందుకూరు పురపాలక



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ

### మరియు కందుకూరు పురపాలక సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న

# మెగా జాబ్ మేళా

**తేది: 06-07-2019, సమయం : ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ వరకు**

**స్థలం: టి.ఆర్.ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కాలేజి హాస్టల్ బిల్డింగ్, కందుకూరు, ప్రకాశం జిల్లా**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు కందుకూరు పురపాలక సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్‌మేళాకు కందుకూరు నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి గారు ముఖ్యఅతిధిగా విచ్చేయుచున్నారు. ఈ అవకాశమును నిరుద్యోగ యువతీ, యువకులు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, B.Tech మరియు M.B.A. చదివినవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని అడ్మిషన్ కార్డ్ తీసుకుని హాజరు కావలెను.

### ఆన్‌లైన్ యందు రిజిస్ట్రేషన్ చేయు విధానం

Web Site : www.apssdc.in

↓

Student Registration (with Aadhaar Number)

↓

Login అయిన తరువాత కంపెనీ కొరకు దరఖాస్తు చేయటం

↓

Admit Card Down Load

Twitter.com/A.P_Skills
Facebook.com/APSSDC Skills Development
Youtube.com/AP State Skill Development

మీ మొబైల్ యందు Google Play Store ద్వారా APSSDC Moble App తో కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

bharti AXA | SHRIRAM Life Insurance | NTTF | CMS | G4S | SBI card | VR Enterprises | CAXTON Facilities Management Pvt. Ltd. | Margadarsi

కమీషనర్, కందుకూరు పురపాలక సంఘం, స్పెషల్ ఆఫీసర్, కందుకూరు పురపాలక సంఘం.

మరిన్ని వివరముల కొరకు మునిసిపల్ కార్యాలయం, సెల్ : 80080 83044, 80089 86256